

## 22ఏ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలి

**కొత్తపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి )**

22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అర్హత కలిగిన భూములను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు.

మిగతా 2 లో




శనివారం 22 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:13

# గుండి చెరువుపై రైతుల ఆశలు..




- ఎల్లంపల్లి జలాల కోసం ఎదురుచూపులు!
- కొద్దిపాటి నీటితో అడుగంటుతున్న భూగర్భ జలాలు
- చెరువు నిండితే 500 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భరోసా
- పలుమార్లు రైతుల వినతులు..
- అయినా కదలని యంత్రాంగం...!

**రామడుగు, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):**

గుండి చెరువులో నీరు లేకపోవడంతో ఆయకట్టు రైతులు సాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం చెరువులో కొద్దిపాటి నీరు మాత్రమే నిల్వ ఉండటంతో భూగర్భ జలాలు క్రమంగా అడుగంటుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో సమృద్ధిగా నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు పెరిగి వ్యవసాయానికి ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొంటున్నారు.

మిగతా 2 లో



# పోలీసులకు "వంద" సమస్యలు

మొదటిపేజీ తరువాయి

**హుజూరాబాద్, ఆగస్ట్ 17, ప్రజా జ్యోతి :**

అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, నేరాలు, ప్రాణాలకు ముప్పు ఏర్పడిన సందర్భాల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన డయల్-100 సేవ ప్రస్తుతం పోలీసులకు అదనపు భారంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసర సేవల కోసం ఉద్దేశించిన ఈ వ్యవస్థను కొందరు అనవసర ఫిర్యాదులు, వ్యక్తిగత వివాదాలు, చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం ఉపయోగిస్తుండటంతో పోలీసులపై పనిభారం పెరుగుతోంది. ఒకప్పుడు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించే డయల్-100 సేవ ప్రస్తుతం ప్రతి సమస్యకు పరిష్కార కేంద్రంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పోలీసులు నేరాల నియంత్రణతో పాటు సామాజిక సమస్యలు, కుటుంబ వివాదాలు, వ్యక్తిగత గొడవలను కూడా పరిష్కరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే, విధుల్లో భాగంగా సంఘటన స్థలాలకు చేరుకుంటున్న పోలీసులపై దాడులు జరగడం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో చోటుచేసుకున్న ఘటనలో విధులు నిర్వహించడానికి వెళ్లిన పోలీసులపై దాడి జరగడం చర్చనీయాంశంగా మారింది.

**- మద్యం మత్తులో ఒకరు... పని ఒత్తిడిలో మరొకరు...**

ఫుల్లుగా మద్యం సేవించి మత్తులో చిన్న చిన్న సమస్యలకే డయల్ 100 కు సమాచారం ఇస్తుంటే.. ఉద్యోగాలు పోతాయనే భయంతో తప్పక ఎలాంటి సమస్య లేని ప్రాంతాలకు వెళ్తున్నారు. మద్యం మత్తులో ఉన్న కొందరు వ్యక్తులు డయల్-100కు ఫోన్ చేసి పోలీసులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు తప్పుడు సమాచారాన్ని అందిస్తుండగా, మరికొందరు వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు ఈ సేవను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పోలీసు సిబ్బంది విలువైన సమయం వృథా అవుతోందని తెలుస్తోంది.

**- ప్రతి సమస్యకూ డయల్-100నే ఆశ్రయం**

కుటుంబ కలహాలు, భూ వివాదాలు, పొరుగువారి మధ్య గొడవలు, వాహనాల పార్కింగ్ సమస్యలు, చిన్నపాటి తగాదాలు వంటి అంశాలకు కూడా ప్రజలు డయల్-100కు ఫోన్ చేస్తున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సహాయం అవసరమైన వారికి సకాలంలో సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

**- రాజకీయ ఒత్తిళ్లతో పెరుగుతున్న భారం**

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు కూడా ప్రభావం చూపుతున్నాయని విమర్శలు ఉన్నాయి. సమస్య ఉందంటూ బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన పోలీసులకు రాజకీయ నాయకుల ఒత్తిళ్ళతో సమస్యను పరిష్కరించకుండానే వెనుతిరగాల్సిన పరిస్థితిలు వస్తున్నాయి. నేను ఫలానా రాజకీయ నాయకుని అనుచరున్ని నువ్వు ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తా అంటూ బెదిరింపులకు సైతం వెనకాడడం లేదు. ఇవే కాకుండా రాజకీయ కార్యక్రమాలు, సభలు, ఆందోళనలు, బందోబస్తు విధులు వంటి కారణాలతో పోలీసులపై అదనపు భారం పడుతోంది.

**- కత్తి మీద సాముగా పోలీసు ఉద్యోగం**

పోలీసు ఉద్యోగం రోజురోజుకూ మరింత క్లిష్టంగా మారుతోంది. ఒకవైపు నేరాల నియంత్రణ, మరోవైపు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంకోవైపు రాజకీయ ఒత్తిళ్లు పోలీసులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. విధుల్లో భాగంగా ఎదురయ్యే ప్రమాదాలు, సిబ్బంది కొరత, నిరంతర విధులు కూడా వారి పనితీరుపై ప్రభావం చూపుతున్నాయి. ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన డయల్-100 సేవను అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ఈ సేవ మరింత సమర్థవంతంగా పనిచేసి, నిజంగా అవసరమైన వారికి వేగంగా సహాయం అందించే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

# 22ఏ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

జగిత్యాలలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో 22ఏ జాబితా కారణంగా వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో విద్య, వైద్యం, వివాహాలు వంటి అవసరాలకు భూములు విక్రయించుకోలేకపోతున్నారని తెలిపారు.వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కరీంనగర్ కలెక్టర్‌ను ఆదేశించారని రాజేందర్‌రావు తెలిపారు. అనంతరం కలెక్టర్‌తో రెండుసార్లు మాట్లాడినట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్న భూముల విషయంలో త్వరలోనే మంచి నిర్ణయం వస్తుందని, బాధితులు ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు.




# గుండి చెరువుపై రైతుల ఆశలు..

మొదటిపేజీ తరువాయి

**500 ఎకరాలకు సాగునీటి అవకాశం**

గుండి చెరువు కింద సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువు నిండుకుండలా మారితే ఈ భూములకు సాగునీరు అందించే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం నీటి కొరత కారణంగా పంటల సాగు ప్రశ్నార్థకంగా మారుతోందని, చెరువులో నీటి నిల్వలు పెరిగితే పంటల సాగుకు ఊతం లభించడంతో పాటు రైతులపై సాగు వ్యయ భారం కూడా కొంత తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు.ఎల్లంపల్లి జలాలే శాశ్వత పరిష్కారంగుండి చెరువును ఎల్లంపల్లి జలాలతో నింపేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఎల్లంపల్లి నీటిని చెరువుకు మళ్లిస్తే ప్రతి ఏటా వర్షాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి తప్పుతుందని చెబుతున్నారు. చెరువు నిండుగా ఉంటే పంటలకు సాగునీరు అందడంతో పాటు బావులు, బోర్లలో భూగర్భ జలమట్టం కూడా పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.



**వినతులు ఎన్నో.. ఫలితం శూన్యం!**

గుండి చెరువును నింపాలని కోరుతూ రైతులు గతంలో పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని రైతులు వాపోతున్నారు. ఏళ్లుగా తమ సమస్యను విన్నవిస్తున్నా కార్యాచరణ మాత్రం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

చెరువులో నీటి నిల్వలు తగ్గిపోవడంతో పరిసర ప్రాంతాల్లోని బావులు, బోర్లపై ప్రభావం పడుతోందని రైతులు చెబుతున్నారు. భూగర్భ జలాలు మరింత అడుగంటితే రానున్న రోజుల్లో సాగు మరింత భారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుండి చెరువుకు నీటిని మళ్లించే మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

**"చెరువు నిండితే.. పంటలకు నీటి భరోసా"**

గుండి చెరువును ఎల్లంపల్లి నీటితో నింపితే సుమారు 500 ఎకరాల పంట భూములకు ప్రయోజనం ఉంటుందని గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ తెలిపారు.గతంలో సైతం నేతలకు ఇట్టి చెరువు సమస్యపై విన్నవించిన ఫలితం లేదని ఇప్పటికైనా స్పందిస్తే పంటలకు సాగునీరు అంది భూగర్భ జలాలు అడుగంటకుండా పుంజుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే ఇట్టి చెరువును నింపడం వల్ల వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని, తమ సాగు కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి గుండి చెరువును ఎల్లంపల్లి జలాలతో నింపేందుకు కార్యాచరణ చేపట్టాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కాట్నపల్లిలో ఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠా మహోత్సవాలు

సుల్తానాబాద్: ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి)







మండలంలోని కాట్నపల్లి గ్రామంలో భక్త ఆంజనేయస్వామి దేవస్థానం పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభ మయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో తొలిరోజు గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనం, గోవు పూజ, రక్షాబంధనం, అఖండ దీప స్థాపన, గణపతి హోమం, రుద్రమన్యు సూక్త హోమాలు నిర్వహించారు. సాయంత్రం జలాధివాసం, ప్రదోష పూజ, హారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. శనివారం ప్రాతఃకాల పూజలు, సామూహిక కుంకుమార్చనలు, మూలమంత్ర హవనాలు, ధ్యానాధివాసం, పుష్పఫల శయ్యాధివాసాలు నిర్వహించనున్నారు. ఆదివారం మహోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం ప్రాతఃకాల పూజల అనంతరం యంత్ర ప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, ప్రతిష్ఠాంగ హవనాలు, మహాపూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారనుంది. అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ భాస్కర్‌రెడ్డి . గ్రామ సర్పంచ్ ఓగులపూజ రాజేందర్, పాలకవర్గం, గ్రామ నాయకులు ఆనందరావు, మనోజ్‌గౌడ్, రాజమల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహోత్సవాలను పురస్కరించుకుని కాట్నపల్లిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# పోక్సో కేసులో నిందుతుడికి 04 సంవత్సరాల జైలు శిక్ష,2000/- రు.జరిమానా

- శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పీపీ లను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ. మహేష్ బి.గితే

గంభీరావుపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి);



గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల ఆసభ్యకరంగ ప్రవర్తించిన (పోక్సో) కేసులో నిందుతుడీకి 04 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పాఠశాల ప్రాంగణంలో గోడా ధూకి బాలికలతో ఏగదండి రాజేందర్ అనే వ్యక్తి ఆసభ్యకరంగ ప్రవర్తించగా , పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మెరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అప్పటి గంభీరావుపేట ఎస్.ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించడాం జరిగింది. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 10మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు,సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన అగదండి రాజేందర్ కు నా4 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/-జరిమాన విధించారు. ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి ఎస్ఐ మహేష్, ప్రస్తుత డిఎస్పీ నాగేంద్రచారి , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జాన్సీ,ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ సి.ఐ ఓ.వెంకటేష్ గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐలు రవీందర్ నాయుడు,శ్రవణ్ యాదవ్ ,కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను , లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే అభినందిచారు.

# వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

వేములవాడ,ఆగస్టు,21:ప్రజాజ్యోతి.




కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వేములవాడ రూరల్ కి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వేములవాడ రూరల్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ, రౌడీ ల పై నిఘా, ట్రబుల్ మంగర్స్ ల పై నిఘా, గంజాయి పై ప్రత్యేక టీమ్ తో నిఘా పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటం జరుగుతుంది అని , ఫిర్యాదు లపై సత్వర చర్యలు తీసుకోవటం జరిగింది అని, అసంఘిక కార్యకలాపాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయి అని, చట్ట పరిధి దాటకుండా ఉండాలి అని ప్రజలకు సూచించారు.

# ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా వైవీ రావు

- ప్రధాన కార్యదర్శిగా కడారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పూసల రమేష్

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి:

ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభల సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన మహాసభల్లో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాలరాజు నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కామ్రేడ్ వైవీ రావు, ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కడారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కామ్రేడ్ పూసల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కే. రాజారత్నం, జూపాక రామచందర్, సహాయ కార్యదర్శులుగా నాంసాని శంకర్, శనిగరపు చంద్రశేఖర్, నూనేటి రాధమ్మ, కోశాధికారిగా రెడ్డపాక లక్ష్మణ్ ఎన్నికైనట్లు బాలరాజు తెలిపారు. మహాసభల్లో 35 మంది కౌన్సిల్ సభ్యులు, 17 మంది కార్యవర్గ సభ్యులు, 9 మంది ఆఫీస్ బేరర్స్‌తో కలిపి మొత్తం 35 మందితో జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నూతనంగా మరోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కడారి సునీల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సహకరించిన రాష్ట్ర నాయకత్వంతో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులందరికీ ఆయన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ముస్తాబాద్, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి):**

తెర్లుమద్ది గ్రామంలో నూతనంగా ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన గ్రామ ప్రజలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బైతి దుర్గమ్మ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సౌజన్య, జీపీఓ రాజేందర్, వార్డు సభ్యులు బద్ద రాములు, చిర్రం మహేష్, కొమ్మెట రాజు, అంతదుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగం, కొండం విష్ణు, గోక దివ్యస్వామి, రేషన్ డీలర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ లు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి )**

జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తంగాళ్లపల్లి ఎస్.ఐ అశోక్ , ఇల్లంతకుంటా ఎస్.ఐ ఉపేంద్ర చారి , వేములవాడ రూరల్ ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి , కొనరవుపేట ఎస్.ఐ రామ్మోహన్ ఈరోజు ఆయా పోలీస్ స్టేషన్ల లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.







# కళాకారుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోంది

**ముస్తాబాద్, ఆగస్టు 21(ప్రజా జ్యోతి):**

తెలంగాణలోని పేద, వృద్ధ కళాకారుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తీగల రాజేశం గౌడ్, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య, తెలంగాణ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ ఆరోపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కళాకారుల జీవితాల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేద, వృద్ధ కళాకారులకు నెలవారీ పెన్షన్, ఉచిత బస్ పాసులు, ఉచిత వైద్య సదుపాయం, హెల్త్ కార్డులు అందించడంతో పాటు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో కొంతమంది వేద కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కళాకారుల సంక్షేమానికి కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ, రాష్ట్రంలోని పేద కళాకారులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశించి ప్రజలు ఆ పార్టీకి అధికారం అప్పగించారని, అయితే ప్రస్తుతం కళాకారుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కళాకారులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సుధాగోని రాజమల్లు గౌడ్, బోయినిపల్లి మండల అధ్యక్షులు బండి రవీందర్ పంతులు, ముస్తాబాద్ గౌరవ అధ్యక్షులు బొప్పనారాయణ, ఉపాధ్యక్షులు రేపాక బాలరాజు, గీసా శంకర్, కాసారం నారాయణ, ప్రధాన కార్యదర్శి గున్నాల గణేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఎండి సయుద్దీన్, ప్రచార కార్యదర్శి జంగిటి ఎల్లయ్య, కోశాధికారి కనిమేని పెంటారెడ్డితో పాటు కళాకారులు విష్ణు, భూమలింగం, మల్లయ్య, నరసయ్య, అజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చండి.. లేదంటే సమ్మె తప్పదు

## - హామీల కోసం రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు -300 ఆటోలతో పెద్దపల్లిలో భారీ ర్యాలీ..

## 24 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు

## పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసీ గౌరవ అధ్యక్షుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో సమ్మెకు దిగుతామని ఆటో డ్రైవర్లు, ఓనర్ల జేఏసీ నాయకులు హెచ్చరించారు. హామీల అమలును డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆటో డ్రైవర్లు, ఓనర్ల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు సుమారు 300 ఆటోలతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి, ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో డ్రైవర్లు, ఓనర్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసీ గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ళ హరీష్ రెడ్డితో పాటు పలువురు ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కారణంగా ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్‌తో పోల్చి చెప్పినప్పటికీ, హామీలను అమలు చేయకుండా ఆటో డ్రైవర్లను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా ఏటా రూ.12



వేల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హామీల అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఈ నెల 24వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అదే రోజు రాష్ట్రంలోని జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లతో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నాయకులు ఆరోపించారు. మహాలక్ష్మి పథకం ప్రభావంతో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 24 నుంచి నిరవధిక సమ్మెకు దిగడం ఖాయమని స్పష్టం చేశారు.

# రైతు గోస బీజేపీ భరోసా

## - తెలంగాణలో యూరియా కొరతపై బీజేపీ ఆందోళన

ముస్తాబాద్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో యూరియా కొరత లేదని, తెలంగాణలో మాత్రం రైతులకు అవసరమైన స్థాయిలో యూరియా అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గత కొన్ని రోజులుగా యూరియా బస్తాల కోసం రైతులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆన్‌లైన్‌లో 800 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నట్లు కనిపించినప్పటికీ, కేవలం మూడు సెకన్ల వ్యవధిలోనే స్టాక్ జీరోగా మారడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. యూరియా బస్తాలు ఎక్కడికి వెళ్తున్నాయి? దళారుల చేతుల్లోకి చేరుతున్నాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిన్న రైతులతో కలిసి 'చలో యూరియా గోదాం' కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. శుక్రవారం రోజు ఉదయం 5:30 గంటలకు ముస్తాబాద్ పోలీసులు బీజేపీ నాయకుల ఇళ్ల వద్దకు చేరుకుని ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని బీజేపీ నాయకులు తెలిపారు. రైతుల కోసం ప్రశ్నిస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి, చికోటి మహేష్, పోత్గల్, ఆవునూర్ ఉపసర్పంచులు నక్కల రాజు, కోలా కృష్ణ, సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, కట్కం మహేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో ఉచిత చెస్ట్ ఎక్స్-రే పరీక్షలు

ధర్మారం,ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):

పత్తిపాక గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి, మేడారం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత చెస్ట్ ఎక్స్-రే పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా దగ్గు, జలుబు,ఆస్తమా, బీపీ,షుగర్ తదితర ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నరసింహారెడ్డి,ఎంఎల్‌హెచ్‌పీ శ్రీలత, ఏఎన్ఎం సుజాత,టెక్నీషియన్, ఆశా వర్కర్లు ఈదునూరి మమత,ఎదుల్ల.జలజ ఎదుల్ల.సరిత పాల్గొని పరీక్షలు నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ పూసల మల్లేశం,పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నూతన ఎక్సైజ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షుడిగా శ్రీకాంత్.. జనరల్ సెక్రటరీగా సౌకత్ అలీ

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి:

పెద్దపల్లి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని ఎక్సైజ్ శాఖ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డీటీఎఫ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శిరీష ఫలితాలను ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీగా సౌకత్ అలీ, కోశాధికారిగా విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా ప్రశాంత్, మహిళా సమైక్య కార్యదర్శిగా తిరుమల, పబ్లిసిటీ సెక్రటరీగా సురేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శిరీష, సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, ప్రవంతితో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా, అందరినీ సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.



# 150మందిపేదలకుఅన్నదానం తో పాటు స్వీట్ల పంపిణీ

## - మై వేములవాడ సేవా ట్రస్ట్

వేములవాడ,ఆగస్టు,2:ప్రజాజ్యోతి.



ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1959 రోజులుగా నిర్వహిస్తున్న అన్న దాన కార్య క్రమంలో భాగంగా శుక్రవారం రోజున స్థానిక టిటిడి ధర్మశాలభీమేశ్వర రాజన్న ఆలయంవద్దపేదలకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటిఅన్నదాత లుగా మహాలక్ష్మి మ ల్టీస్పెషాలిటీ దంతవైద్యశాల వేముల వాడవారి 10వ.వార్షికోత్స వంపురస్కరించుకునిడాక్టర్.కోయినేని.రాజేందర్,డాక్టర్.కే.కీర్తిప్రియ,వ ందమందిపేదలకుఅన్నదానకార్యక్రమానికివిరాళంఅందించారు,శ్రావ ణ తొలి శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగాపేదలకుఅన్నదానంచేయాలన్నసంకల్పంతోవేములవాడవా స్తవ్యులు కొక్కొండ నరసింహచారి శోభ దంప తులు సిరిసిల్లవాస్తవ్యులు శిరీష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్. పొదలకూరు.చంద్రశేఖర్ రావు రిటైర్డ్ జిల్లా వైద్యా ధికారి డాక్టర్ లీలా శిరీష గైనకాలజిస్ట్ దంపతులు అన్నదానం చేశారు. పుట్టినరోజు పెళ్ళి రోజు,ఇతరత్ర కార్యక్ర మాలకు పేదలకు ఒక్కపూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యుల నుగానిట్రస్ట్,నంబరు9246939388కుసంప్రదించాలనిట్రస్టునిర్వాహ కులుమధు.మహేష్ కోరారు.కార్యక్రమంలోట్రస్టుసభ్యులుమధు మహేష్,నగ్గు.రాహుల్,పసు ల.శ్రీధర్,మైలారపు.రాము,గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐక్యతకు టీఎన్‌జీవోస్ జెండా ప్రతీక

## - టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్

పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 21 ప్రజా జ్యోతి:

ఉద్యోగుల ఐక్యతకు టీఎన్‌జీవోస్ జెండా ప్రతీకగా నిలుస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ అన్నగారి పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో టీఎన్‌జీవోస్ అధికారిక జెండా, కండువా, 'ఉద్యోగ గొంతుక' మాసపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. 'ఉద్యోగ గొంతుక' మాసపత్రిక ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా నిలుస్తుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాధర్నా, సెప్టెంబర్ 1న చేపట్టనున్న పెన్షన్ విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపు అనిత, కొమురయ్య, ఆడెపు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, సౌమ్య, స్వప్న, అడ్డ పురుషోత్తంరెడ్డి, నూకల శంకర్, జగన్, సరిత, నాయిని భాగ్యమ్మ, రాజిరెడ్డి, సందీప్‌రావు, రాజప్రసాద్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట నూతన ఎస్సైగా రామ్మోహన్ పదవి బాధ్యతల స్వీకరణ

కోనరావుపేట,ఆగస్టు 21(ప్రజాజ్యోతి)



కొనరావుపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా రామ్మోహన్, శుక్రవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కొనరావుపేటకు వచ్చారు. ఆయనకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ కోనరావుపేట పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా అరికడతామని హెచ్చరించారు. యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు. కోనరావుపేటను నేర రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అందరి సహకారం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బి. తిరుమల బాధ్యతలు స్వీకరణ

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-21 ప్రజా జ్యోతి:



పెద్దపల్లి జిల్లా జిల్లా పౌర సంబంధాల అధికారిణి (డీపీఆర్వో)గా బి.తిరుమలను ప్రత్యేక కమిషనర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి శ్రీ హర్ష ని మర్యాద పూర్వకంగా కలిసి బి. తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా సురేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్: ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం సుల్తానాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ యాదవ్, కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సురేష్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల కార్తీక్‌యాదవ్, నాయకులు కోట నాగేశ్వరరావు, కొల్లూరి సంతోష్‌కుమార్, మెండే శంకరయ్య, కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మల్లు భాగ్యలక్ష్మి, వడ్లకొండ మహేష్‌గౌడ్, మానుపటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలి

సుల్తానాబాద్: ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

పాఠశాలలు, ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించి, వారికి రక్షణ కల్పించాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) పెద్దపల్లి జిల్లా శాఖ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కలెక్టర్, డీఈఓ, డీసీపీకి వినతిపత్రాలు అందజేశారు. నల్లగొండలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఆమె మృతికి సంతాపం తెలిపారు.వైద్యుల తరహాలో ఉపాధ్యాయులకు కూడా విధి నిర్వహణలో రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై దాడులు, బెదిరింపులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలను పటిష్ఠం చేసి, ఉపాధ్యాయులకు భయరహిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో మాటేటి సంజీవ్, కేశవరెడ్డి, బుచ్చిరెడ్డి, ఓదెలు, అమరేందర్, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాఠశాలల కరస్పాండెంట్లు పలువురు పాల్గొన్నారు.



# నూతన Si గా బాధ్యతలు స్వీకరణ

ఇల్లంతకుంట ఆగస్టు 21(ప్రజా జ్యోతి)




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఎఱ గా ఉపేంద్ర చారి శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీల్లో భాగంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ నుంచి ట్రాన్స్ఫర్ అయిన ఎ×౫ ఉపేంద్ర చారి , ఈరోజు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఎ౫ూ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎఱ అశోక్ తంగాలపెల్లి కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఉపేంద్ర చారి మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడుతూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని తెలిపినారు.

# కర్ర రాజశేఖర్ కు వెలిచాల రాజేందర్‌రావు పరామర్శ

కరీంనగర్ టౌన్, ఆగస్టు 21( ప్రజాజ్యోతి )

అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ మాతృమూర్తి కర్ర లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు శుక్రవారం సాయంత్రం శనిగరంలోని వారి నివాసానికి వెళ్లి రాజశేఖర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, అనంతుల రమేశ్ తదితరులు పాల్గొని లక్ష్మీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు.



# గంగమ్మ తల్లి వద్ద పవిత్ర జలాలతో అభిషేకాలు

మేడిపల్లి: ఆగస్టు 21 ప్రజా జ్యోతి



మేడిపల్లి గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయం వద్ద కోనేరు నిర్మాణం, పవిత్ర గంగాస్నానాల కార్యక్రమంలో భాగంగా ఐదు పవిత్ర నదుల నుంచి సేకరించిన జలాలతో గంగమ్మ తల్లికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ అర్జున్, వార్డు సభ్యులు మహేష్, మల్లేష్, రంజిత్, ప్రకాష్, రాజేష్, మధు, రాజశేఖర్, రాజు, బాబుగౌడ్, చారిబాబు, లావణ్య, రాకేష్, సుజాత పాల్గొన్నారు. అలాగే మేడిపల్లి మండలం మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్, దేశవేని కృష్ణ, రాజేశ్వరరెడ్డి, గంగశేఖర్, ప్రవీణ్, హరీష్‌తో పాటు గ్రామస్తులు, కుల సంఘాల ప్రతినిధులు, యువకులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పవిత్ర నదుల జలాలతో గంగమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించడంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.

# గొల్లపల్లి బస్టాండ్ పెండ్లి సూపర్ మార్కెట్లో లో చోరీ. .... కేసు నమోదు ఎస్సై రమేష్ గౌడ్...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ లో గల ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్ లో దొంగతనం విలువగల వస్తువులు నగదు చోరీకి గురైందని యజమాని పాతూరి రాజశేఖర్ రెడ్డి తెలిపారు పోలీసులకు ఫిర్యాదు చేశారు .ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్ కేసు నమోదు చేశారు.



# కరీంనగర్‌లో ఎఫ్ఎస్‌డీ ఫామ్‌ను లీజుకు కేటాయించాలని మంత్రి శ్రీహరికి వినతి

**ఇల్లందకుంట, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):**

కరీంనగర్‌లో నిరుపయోగంగా ఉన్న ఎఫ్ఎస్‌డీ ఫామ్‌ను చేప పిల్లల పెంపకం కోసం, లైవ్ ఫిష్ సెంటర్ నిర్వహించుకునేందుకు లీజుకు కేటాయించాలని కోరుతూ ఫిషరీస్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీహరిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో నిరుపయోగంగా ఉన్న ఎఫ్ఎస్‌డీ ఫామ్‌ను చేప పిల్లల పెంపకం, లైవ్ ఫిష్ సెంటర్ నిర్వహణకు లీజుకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి శ్రీహరి, ఈ విషయంపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బండి మల్లేష్, ఫిషరీస్ కాంగ్రెస్ వీణవంక మండల చైర్మన్ ఎలవేని సదయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# 22/ఏ నిషేధిత జాబితా నుంచి పేదల ఇళ్లు, స్థలాలను తొలగించాలి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి )**

నగరంలోని రేకుర్తి, విద్యానగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో, అలాగే జిల్లావ్యాప్తంగా పేద ప్రజలకు చెందిన ఇళ్లు, స్థలాలను అన్యాయంగా 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్వో జె.స్వామికి వినతిపత్రం సమర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మేయర్ కొలగాని శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుతో పాటు నాయకులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు డీఆర్వోను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పేద ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, వారికి చెందిన స్థలాలను 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చడం అన్యాయమన్నారు. వెంటనే ఆయా ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి కారణమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పేద ప్రజలు పైసా పైసా కూడబెట్టుకుని ప్రైవేట్ వ్యక్తుల నుంచి ప్రైవేట్ సర్వే నంబర్లలో స్థలాలు కొనుగోలు చేసి, 5060 ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాటిని 22/ఏ జాబితాలో చేర్చడంతో ఆయా ఆస్తుల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆస్తులను అవసరానికి విక్రయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి వెంటనే తీసుకెళ్లి పరిష్కరించాలని డీఆర్వోను కోరారు. 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములు, ఇళ్ల స్థలాలను తక్షణమే తొలగించాలని, పేదలకు అన్యాయం జరగడానికి కారణమైన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# శ్రావణమాసంరెండోశుక్రవారం, శ్రీభీమేశ్వరస్వామిఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ,ఆగస్టు,21:ప్రజాజ్యోతి.**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఉదయం నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, కోడె మొక్కులు సమర్పించారు. అనంతరం శ్రీ మాత మాణిక్యాంబ అమ్మవారు, శ్రీ గాయత్రి మాత, శ్రీ మహాలక్ష్మీదేవికి ఒడిబియ్యం, గాజులు, చీరలు, సారెలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలను పొందారు.

పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రమాదేవి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత, భద్రత, ప్రసాదాల పంపిణీ, పార్కింగ్, మహిళా భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఆలయంలో రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులు సులభంగా దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు.

ఈ ఏర్పాట్లను ఈవో శ్రీమతి రమాదేవి స్వయంగా పర్యవేక్షించగా,ఇ.ఓ.,వెంట డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు. ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

# శుక్రవారం శ్రీమహాలక్ష్మి అమ్మవారికిప్రత్యేక పూజలు

## - ఎస్.ఆర్.ఆర్.డి,దేవస్థానం ఈ.వో శ్రీమతి రమాదేవి

**వేములవాడ,ఆగస్టు,21:ప్రజాజ్యోతి.**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో వరలక్ష్మి వ్రతం, వరలక్ష్మి శుక్రవారంతో పాటు రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీమతి రమాదేవి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి చతుష్షష్టి ఉపచారములతో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి షోడశోపచార పూజలు, అర్చనలు, ప్రత్యేక సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా భక్తులు "యా దేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః" అనే దుర్గా సప్తశతి శ్లోకాన్ని పఠిస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.



**వరలక్ష్మి వ్రతం విశిష్టత**

శ్రావణమాసంలో వచ్చే శుక్రవారం ఆచరించే వరలక్ష్మి వ్రతం హిందూ మహిళలకు అత్యంత పవిత్రమైన వ్రతంగా భావిస్తారు. సకల సంపదలకు అధిష్ఠాన దేవత అయిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఈ రోజున భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు, సౌభాగ్యం, కుటుంబ సుఖశాంతులు, ఆరోగ్యం, సంతానాభివృద్ధి, ధనధాన్య సమృద్ధి కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి. అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.

**శ్రావణమాసం విశిష్టత**

పౌర్ణమి రోజున శ్రవణ నక్షత్రం యుతంగా ఉండే ఈ మాసాన్ని శ్రావణమాసంగా పిలుస్తారు. శ్రవణ నక్షత్రం శ్రీమహావిష్ణువు జన్మనక్షత్రంగా భావిస్తారు. జగత్తుకు స్థితికారకుడైన శ్రీమహావిష్ణువు అనుగ్రహం ఈ మాసంలో విశేషంగా లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అందువల్ల కార్తీక, మాఘమాసాలతో సమానంగా శ్రావణమాసానికీ ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది.శ్రీమహావిష్ణువు సహచరిణి అయిన శ్రీ మహాలక్ష్మి దేవిని ఈ మాసంలో పూజించడం వల్ల ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులు, కుటుంబాభివృద్ధి, ధనధాన్య సమృద్ధి కలుగుతాయని ఆగమ శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు ఒడి బియ్యం సమర్పించి కుటుంబ సంక్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

**ఛాయానక్త పూజకు విశేష ప్రాధాన్యం**

శుక్రవారం సూర్యాస్తమయం అనంతరం నిర్వహించే ఛాయానక్త పూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ సమయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని అర్చించిన వారికి దారిద్ర్య నివారణ, ఆర్థికాభివృద్ధి, సంతాన సౌభాగ్యం, ఉత్తర పౌత్రాభివృద్ధి, కుటుంబంలో సుఖశాంతులు చేకూరుతాయని వేద పండితులు తెలిపారు.కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈ.ఓ లక్ష్మణరావు, పి.ఆర్.ఓ పెరికె శ్రీనివాస్ పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక.శ్రీనివాస్ వెల్లడించారు.

# హత్య కేసులో నిందితుడుకి జీవిత ఖైదు

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 21,(ప్రజాజ్యోతి):**




దేశ్రాజ్‌పల్లి గ్రామంలో 2023 మార్చి 13న జరిగిన మహిళ హత్య కేసులో ఎ1 నిందితుడు తాడగొండ దామోదర్‌కు కరీంనగర్ పిడీజే కోర్టు జీవిత ఖైదుతో పాటు రూ.3 వేల జరిమానా విధించింది. అదే కేసులో ఎ2 నిందితుడు జాంబోజి శివకుమార్‌ను కోర్టు నిర్దోషిగా ప్రకటించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేశ్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి అనిత (50) పగటి సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉంటుందనే విషయం తెలుసుకున్న తాడగొండ దామోదర్, తనకు డబ్బు అవసరముందని, రూ.30 వేల అప్పు ఇవ్వాలని ఆమెను కోరాడు.ఆమె డబ్బు ఇవ్వడానికి నిరాకరించడంతో ఆమెను హత్య చేసి బంగారు ఆభరణాలు దోచుకోవాలని నిందితులు పథకం వేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.2023 మార్చి 13న అనిత ఇంటికి వెళ్లిన ఎ1 దామోదర్, ఎ2 శివకుమార్ ఆమెను హత్య చేసి,ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులు తీసుకుని పరారైనట్లు ప్రాసిక్యూషన్ కోర్టుకు వివరించింది.కేసులో నేరాన్ని నిరూపించేందుకు పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి కీలక ఆధారాలను సేకరించారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ వాదనలు వినిపించారు.దర్యాప్తు,కోర్టు ప్రక్రియలో సీసీఆర్బీ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ అధికారి శ్రీధర్ (రామడుగు), ఏఎస్ఐ సత్తయ్య, సీఎంఎస్ సిబ్బంది తదితరులు సమన్వయంతో విధులు నిర్వహించారు.కేసును విచారించిన పిడీజే కోర్టు న్యాయమూర్తి ఎస్. శివకుమార్ తీర్పు వెలువరించారు. ఎ1 దామోదర్‌కు జీవిత ఖైదు, రూ.3 వేల జరిమానా విధించగా,ఎ2 శివకుమార్‌ను నిర్దోషిగా విడుదల చేశారు.కేసు నేర నిరూపణకు సమర్థవంతమైన దర్యాప్తు, పకడ్బందీగా ఆధారాల సేకరణ చేసిన పోలీసు అధికారులు,సిబ్బంది,ప్రాసిక్యూషన్ బృందాన్ని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# గురు రవిదాస్ మహారాజ్ జయంతి సందర్భంగా 'కలశ్ వందన్ అభియాన్'

**జమ్మికుంట, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :**

సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ బాగడి, కార్యవర్గ సభ్యుడు రాజేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడం కాదు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించడం కాదు. వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చి. ఆదుకోవాలని. తెలంగాణ ఉద్యమకారుడు. టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు డాక్టర్ జనగామ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమంలో అసువులు బాసిన కుటుంబాలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యమాల్లో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలు ఉన్నాయన్నారు. మృతుల కుటుంబాలకు ఇంటి స్థలం. ఇందిరమ్మ పథకంలో ఇల్లును .ప్రభుత్వం బాధ్యత తీసుకొని నిర్మించాలన్నారు. వారికి ఉపాధి కల్పించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం. ఉద్యమకారులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా. ఉద్యమకారులను ప్రభుత్వం . పట్టించుకోని ఆదరించాలని ఆయన హితవు పలికారు.

# సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరణ

**ఇల్లంతకుంట ఆగస్టు 21(ప్రజా జ్యోతి)**





రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల సబ్ ఇన్స్పెక్టర్ గా ఉపేంద్ర చారి శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు .సాధారణ బదిలీల్లో భాగంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ నుంచి ట్రాన్స్ఫర్ అయిన ఉపేంద్ర చారి , శుక్రవారం రోజు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ సబ్. ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అశోక్ తంగాలపెల్లి కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర చారి మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండ లంలో శాంతిభద్రతలను కాపాడుతూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని తెలిపినారు.

# వేములవాడ మాజీ చైర్‌పర్సన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ కౌన్సిలర్లు

## - రాజన్న ఆలయ గుడి పరిధిలో అక్రమ నిర్మాణాలు గత పాలకవర్గం పాపమే

**వేములవాడ,ఆగస్టు,21:ప్రజాజ్యోతి.**





వేములవాడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ పాల్గొని గత మున్సిపల్ పాలకవర్గం వహించిన నిర్లక్ష్యాన్ని, చేపట్టిన అక్రమాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. సమావేశంలో కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పాలకవర్గంలో తన సతీమణి కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న 2023 సమయంలో రాజన్న ఆలయ గుడి గోపురం నుంచి కిలోమీటర్ పరిధిలో గోపురం కంటే ఎక్కువ ఎత్తులో, అంటే 10 మీటర్లు దాటి ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రధానంగా రెండు షాపింగ్ మాల్స్‌తో పాటు ఒక గ్రాండ్ హోటల్‌పై అప్పట్లోనే అధికారులకు ఫిర్యాదు చేసినా నాటి మున్సిపల్ పాలకవర్గం ఎలాంటి చర్యలూ తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. అక్రమ నిర్మాణదారులతో కుదుర్చుకున్న లోపాయికారీ ఒప్పందాల వల్లే నాటి పాలకవర్గం ఆ నిర్మాణాలను ఆపలేకపోయిందని, ఆధారాలతో సహా నిరూపించినా చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకవర్గం ఏర్పడిన తర్వాత పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఫిర్యాదు చేయగానే వేగంగా స్పందించి, వాటిని పరిశీలించి పర్మిషన్లు రద్దు చేయడం జరిగిందని వివరించారు. ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారో, ఎవరు అక్రమాలకు కొమ్ము కాశారో ఈ చర్యలతోనే ప్రజలకు స్పష్టంగా అర్థమైపోయిందన్నారు.తమ పరిధిలోని 9వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో ఆధారాలతో చూపించినా నాటి పాలకులు పట్టించుకోలేదని, తన వార్డులో ఆవగింజంత తప్పు కూడా జరగలేదని శ్రీనివాస్ తేల్చిచెప్పారు. ఒకవేళ తప్పు జరిగినట్లు భావిస్తే ఆధారాలతో నిరూపించాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణంలోని అనేక అపార్ట్‌మెంట్లు, వెంచర్ల నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అక్రమ ఒప్పందాలు చేసుకున్నారని, వాటికి సంబంధించిన ప్రతీ ఒక్క ఆధారం తమ వద్ద ఉందన్నారు. ఆ అక్రమాలన్నింటినీ త్వరలోనే ఆధారాలతో సహా ప్రజల ముందు బహిరంగపరుస్తామని హెచ్చరించారు. నిజాలు మాట్లాడుతుంటే ప్రత్యర్థులు ఎందుకు భయపడుతున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు.మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి డిప్రెషన్‌లో ఉండి ప్రస్తుత పాలకవర్గంపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ఎంతమాత్రం సహించేది లేదని కౌన్సిలర్లు హెచ్చరించారు. మాజీ చైర్‌పర్సన్ అనే గౌరవంతో నడుచుకుంటుంటే, దానిని ఆసరాగా తీసుకుని బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదన్నారు. అక్రమాలు చేయడంలోనూ, సెటిల్‌మెంట్లు నిర్వహించడంలోనూ తమకు నాటి పాలకులకు ఉన్నంత అనుభవం లేదని ఎద్దేవా చేశారు. గట్టిగా మాట్లాడినంత మాత్రాన అబద్ధం నిజమైపోదని హితవు పలికారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన ప్రతి అవకతవకలపై వారు కోరుకున్నట్లే కచ్చితంగా విజిలెన్స్ విచారణ జరిపిస్తామని తెలిపారు. నాటి హయాంలో ఏ స్థాయిలో అక్రమాలు జరిగాయో వారి అంతరాత్మకే తెలుసని, వారు చేసిన అవకతవకల పరిణామాల వల్ల ఈరోజు అధికారులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకేమీ కాదనే భ్రమల్లో ఉన్నారని, కానీ ఏ ఒక్కరినీ చివరి వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ మాట్లాడుతూ, మున్సిపల్ పాలకవర్గంపై మాజీ చైర్‌పర్సన్ అయి ఉండి, బాధ్యతాయుతమైన రాజకీయంలో ఉంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. రామతీర్థపు మాధవి మాట్లాడిన దమ్ము, ధైర్యం అనే విషయాలకు తమ వద్ద సమాధానం ఉందన్నారు. ఆమె సవాల్ చేసిన దమ్ము, ధైర్యాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా చూపిస్తామని మహిళా కౌన్సిలర్లు గట్టి కౌంటర్ ఇచ్చారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన ప్రతి అక్రమాన్ని త్వరలోనే ప్రజా క్షేత్రంలో ఉంచుతామని స్పష్టం చేశారు.

# నాంపల్లి గుట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వేములవాడ,ఆగస్ట్,21:ప్రజాజ్యోతి.**

వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(వీ టీ ఏ డీ ఏ) ఆద్వర్యంలో చేపడుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇక్కడికి తరలించారు. విమానం ఏర్పాటు చేసే, ఇతర సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను గడువులోగా పూర్తి చేసి.. భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

### శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ పూజలు

నాంపల్లి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. స్వామి వారికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# శ్రీ భీమేశ్వర, మహాలక్ష్మి ఆలయాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

**వేములవాడ,ఆగస్టు,21:ప్రజాజ్యోతి.**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర ఆలయం, శ్రీ మహాలక్ష్మి ఆలయాల్లో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయనున్న నేపథ్యంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.





# గౌడల జీవనోపాధికి 'ఈత' బాట,

**ఎండపల్లి, ఆగస్ట్ 21,ప్రజా జ్యోతి,**


గౌడ కులస్థుల జీవనోపాధికి మరింత భరోసా కల్పించే దిశగా మండలంలోని గుల్లకోటలో ఈత మొక్కల పెంపకానికి సుమారుగా 2 వేల ఈత మొక్కలను శుక్రవారం గౌడ సంఘానికి చెందిన భూమిలో ఉపాధి హామీ కూలీలతో నాటించాలనే లక్ష్యంతో గ్రామంలో శ్రీకారం చుట్టారు ,ఈ సందర్భంగా గ్రామ సర్పంచి గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈత చెట్ల పెంపకంతో గౌడ కులస్థులకు భవిష్యత్తులో అదనపు ఆదాయం సమకూరుతుందని,ఈత మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి గౌడ సంఘానికి ఆర్థికంగా అండగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు గొల్లపెల్లి సత్యం, గౌడ కులస్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత ఎస్ ఎల్ గౌడ్ గుండెపోటుతో మృతి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి దిగ్భ్రాంతి

**తిమ్మాపూర్, ఆగస్టు 21( ప్రజాజ్యోతి )**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్ శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారుశుక్రవారం మధ్యాహ్నం ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు.వైద్యులు గుండెపోటుగా నిర్ధారించి చికిత్స అందిస్తుండగాన తుదిశ్వాస విడిచారు.అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన మన్నెంపల్లికి తరలించారు. ఎస్ఎల్‌గౌడ్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతి వార్త తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆసమయంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి జగిత్యాల జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి పర్యటనను అర్ధంతరంగా ముగించుకుని హుటాహుటిన తిరుగుప్రయాణమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.దివంగత లక్ష్మీనారాయణ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కీలక అడుగు మంత్రి పొంగులేటి సానుకూల నిర్ణయం!

- జగిత్యాల జర్నలిస్టుల 30 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుందా?
- సమస్యపై తక్షణమే నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశం.
- మంత్రికి వినతిపత్రం అందజేసిన ఐజేయు నాయకులు, మద్దతు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.

**జగిత్యాల టౌన్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**

జగిత్యాల జిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జగిత్యాలకు వచ్చిన మంత్రిని జర్నలిస్టు నాయకులు కలిసి తమ సమస్యలను వివరించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి, జగిత్యాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై పూర్తి నివేదిక తయారుచేసి వెంటనే తనకు పంపాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను ఆదేశించారు. అంతకుముందు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయించాలని మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేశారు. అలాగే శాసనమండలి సభ్యుడు ఎల్. రమణ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న జగిత్యాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు.ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారిలు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే జర్నలిస్టులు సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సేవలో



భాగస్వాములవుతున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.గత 30 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని, గతంలో ఇళ్ల స్థలాల కోసం తాము ఉద్యమాలు కూడా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించి, కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్, అంజయ్య, ఆనంద్ తదితరులున్నారు.

# పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## - మంత్రి పొంగులేటిని కోరిన చైర్పర్సన్ వసంత గంగాధర్

**కోరుట్ల,ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి**

శుక్రవారం జగిత్యాల జిల్లా పర్యటనకు విచ్చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల సూచన మేరకు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కలిసి, పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఇందుకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మెట్‌పల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :**



మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ జీఓ నంబర్ సి/ ఆర్ నెంబర్:741/2014/యం 2-2 ప్రకారం కార్మికుల జీతాల నుంచి ప్రతి నెలా ఈపీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలను తప్పనిసరిగా జమ చేసి, సంబంధిత పోర్టల్‌లో వివరాలను అప్‌డేట్ చేయాలని కోరారు. కార్మికులకు పీఎఫ్ స్లిప్పులు అందజేయాలని అన్నారు. పారిశుద్ధ్య విధులు నిర్వహించే కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, నూనె, సబ్బులు, చెప్పులు తదితర రక్షణ సామగ్రిని క్రమం తప్పకుండా అందించాలని కోరారు. అలాగే జీతం కోత లేకుండా 15 రోజుల క్యాజువల్ సెలవులు మంజూరు చేయడంతో పాటు, వారానికి ఒకరోజు వీక్లీ ఆఫ్, పండుగ సెలవులను రొటేషన్ పద్ధతిలో కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ సమస్యలను పరిష్కరించాలని ఎండి ఉస్మాన్ కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, ఉల్లెందుల శ్రీను, విజయ్, రాజేందర్, రాజేష్, సతీష్, చందు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**కోరుట్ల రూరల్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

ధర్మారం గ్రామంలో శుక్రవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన వారందరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాపురెడ్డి, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్, జీపీఓ రాణి, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# 108 వాహనంలో ప్రసవం.. పండంటి మగబిడ్డ జననం..

**గంభీరావుపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**

పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి 108 అంబులెన్స్‌లో సిబ్బంది సకాలంలో ప్రసవం చేశారు. శుక్రవారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాతులోత్ అఖిలకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్‌లో ఆమెను తరలిస్తుండగా నొప్పులు తీవ్రం కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డి. ప్రశాంత్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. పైలట్ నాగరాజు సహకరించారు. అఖిల పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. దుబ్బాక గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. 108 సిబ్బందికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గణేష్‌కు ఘన సన్మానం

**మెట్‌పల్లి, ఆగస్టు 21,ప్రజా జ్యోతి:**

ఇటీవల ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్‌ను టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెట్‌పల్లి పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గణేష్‌తో పాటు ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ మెంబర్ కాతా వినయ్, పెయింటర్స్ యూనియన్ కోశాధికారి మాతంగి శ్రావణ్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు.

డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన గణేష్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా నిలిచి, వారి హక్కుల కోసం పోరాడాలని ఆకాంక్షించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తానని, త్వరలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కార్మిక నాయకులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ లింగంపల్లి సంజీవ్, రాజన్న, కోరుట్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

## - కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో భారీగా స్వాగతంఘన సన్మానం

**మెట్ పల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల జిల్లా అధికారిక పర్యటనలో భాగంగా బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయానికి వచ్చిన సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, దబ్బా గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు జానాశంకర్, వర్షకొండ విడిసి సభ్యుడు రామగిరి శేఖర్, ఎర్రాపూర్ వార్డు సభ్యులు ప్రతాప్ నాయక్, మధు నాయక్, వెంకట్రావుపేట యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మండల కార్యాలయాలు ఎండపల్లిలోనే నిర్మించాలి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సర్పంచ్ సునీత,జలంధర్‌రెడ్డి వినతి

**ఎండపల్లి, ఆగస్ట్ 21, ప్రజా జ్యోతి,**



మండల ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఎండపల్లిలోనే నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రానికి సంబంధించిన కార్యాలయాలు ఒకేచోట ఉంటే ప్రజలకు సేవలు సులభంగా అందుతాయని, ప్రస్తుతం పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, దీంతో ప్రజలు, అధికారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన మౌలిక వసతులు కూడా కల్పించాలని , ఎండపల్లి లోకార్యాలయాలన్నీ ఒకేచోట ఉంటే మండల ప్రజలకు సమయం, వ్యయ భారం తగ్గుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఎండపల్లిలో కార్యాలయాల నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. వీరి వెంట గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

కోరుట్ల,ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి

సరస్వతి శిశు మందిర్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం చైర్పన్ డాక్టర్ స్వీతి అనూప్ రావు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వీతి అనూప్ రావు మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ అమ్మవారిని పూజించడం మన సంప్రదాయంలో భాగమని తెలిపారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అందే శివప్రసాద్, సహ ఉపాధ్యాయులు జుంబర్తి శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళా భక్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మంత్రుల పర్యటన నేపథ్యంలో జనసేన నాయకుల ముందస్తు అరెస్ట్

కోరుట్ల,ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి

కోరుట్ల నియోజకవర్గంలో శుక్రవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల పర్యటన నేపథ్యంలో జనసేన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. ముందస్తు అరెస్ట్ లను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా పూర్తిగా నెరవేరిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. అరెస్ట్ అయిన వాళ్లలో మాసం విజయ్, రాజశేఖర్, తుమ్మసురేష్, దాసోహం అనిల్, అడ్డగట్ల సురేష్, శశి తదితర జనసేన సైనికులు ఉన్నారు.



# కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం ఉధృతం చేయాలి

మెట్ పల్లి, ఆగస్టు 21,ప్రజా జ్యోతి:






కార్మిక వ్యతిరేక విధానాలు, చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ భవన్‌లో ఈ నెల 19, 20 తేదీల్లో జరిగిన ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభలు జిల్లా ఇన్‌చార్జి టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.మహాసభల్లో 33 మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఏశమేని గణేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ముక్రం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెన్న మహేష్, గౌరవ అధ్యక్షుడిగా సుతారి రాములు, కోశాధికారిగా ఎం. సాయి ఈశ్వరి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కార్మికులకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గుతున్నాయని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎస్సీ కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సేవలు అందించాలి: మంత్రులకు వినతి

జగిత్యాల టౌన్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ల (సీఎస్సీ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సేవలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ సీఎస్సీ వీఎల్ఈ డిజిటల్ సేవా సొసైటీ (టీసీవీడీఎస్ఎస్) ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూకపల్లి ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు శుక్రవారం వారు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు గణేష్, మనోహర్, రఘుపతి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 18 వేలకు పైగా సీఎస్సీ డిజిటల్ సేవా కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని గుర్తు చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రెవెన్యూ, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, స్థానిక సంస్థల సేవలు, సంక్షేమ పథకాల దరఖాస్తులు ఇంకా సీఎస్సీ పోర్టల్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని వారు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామీణ ప్రజల సౌకర్యార్థం జనన-మరణ ధృవీకరణ పత్రాలు, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల దరఖాస్తులతో పాటు వివిధ సంక్షేమ పథకాల సేవలను సీఎస్సీల ద్వారా పొందేలా వీలు కల్పించాలని కోరారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుతాయని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రులు.. ఈ అంశాన్ని పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సొసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# వాసవీ మాత ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

కోరుట్ల,ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి





శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత దేవాలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు పాలెపు రాము శర్మ, వినయ్ శర్మల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహానికి పాలు, పంచామృత అభిషేకలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలచే సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి అన్న ప్రసాద సమర్పకులుగా పడిగెల రమణమ్మ కుటుంబ సభ్యులు పడిగెల నరసింహులు, పడిగెల శ్రీనివాస్, పడిగెలపవన్ లు కుటుంబ సమేతంగా పాల్గొని అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, దేవాలయ అధ్యక్షులు పడిగేల పవన్, పిఆర్ఓ బట్టు హరికృష్ణ, కార్యదర్శి ఎలిమి బుచ్చన్న, కోశాధికారి చౌదరి సూర్యకాంత్, మహిళా అధ్యక్షురాలు, బూస మాధురి, గౌరవ మహిళ అధ్యక్షులు నీలి అనురాధ, కొత్త శోభారాణి, గౌరవ అధ్యక్షులు నీలి కాశీనాథ్, కోటగిరి ప్రసాద్, మోటూరి రాజేంద్రప్రసాద్, యువజన సంఘం అధ్యక్షులు పల్లెర్ల రాకేష్, ఛిద్రల నారాయణ, ఉప్పుగండ్ల అశోక్, కొత్త గణేష్, భాశెట్టి ప్రకాష్, పల్లెర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన జువ్వాడి నర్సింగరావు

## - మాజీ మంత్రి రత్నాకర్ రావుకు నివాళులర్పించిన పొంగులేటి

## - మంత్రితో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నర్సింగరావు

**కోరుట్ల,ఆగస్ట్ 21 ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లాలో శుక్రవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి మంత్రి పొంగులేటి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ముందుగా మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి నర్సింగ్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయాల భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జువ్వాడి నర్సింగరావు మంత్రి పొంగులేటిని కోరగా, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. అదే విధంగా మెట్‌పల్లి పట్టణంలోని 08,వ వార్డులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జువ్వాడి నర్సింగరావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని వెటర్నరీ కళాశాల సమీపంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు గారి విగ్రహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణ రావులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమావేశంలో జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ...కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లి రెండు మున్సిపాలిటీలు ఉన్నందున, నియోజకవర్గ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను అదనంగా మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల అవసరాల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందించాలని జువ్వాడి నర్సింగరావు మంత్రిని కోరారు. అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు.





